శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి రాక



**బుచ్చి ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త** పవి త్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న మ హాకుంభాభిషేకానికి కంచి కామకోటి పీఠాదిపతు లు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు వస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు తెలిపారు. ఆయన స్వహస్తాలతో మ హాకుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్దఎత్తున పాల్గొని శ్రీమల్లికార్జునస్వా మి,కామాక్షితాయి అమ్మవార్లను దర్శించుకొని మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయినిదర్శించుకున్న జిల్లా ఎస్పి దంపతులు



**బుచ్చి ఏప్రిల్ 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్ర మైన జొన్నవాడలోని శ్రీమ ల్లికార్జునస్వా మి,కా మాక్షితా యిలను జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమ ణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు వారిని స్వాగతిం చారు. అనంతరం వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి స్వామి వారి శేషవస్త్రములు ప్రసాదాలు అందజేశారు.

## వాసవీ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులకు ఘనసత్కారం



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ వాసవీ అమ్మవారి ఆలయంలోని అమ్మవారిని ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. వాసవీ అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతుల్ని ఆర్యవైశ్యులు, మహిళలు ఘనంగా సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మేళతాళాలతో పూం ణ్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించారు. అమ్మవారిని దర్శిం చుకొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు ఎమ్మెల్యే దంపతుల్ని ప్రత్యేకంగా సత్కరించారు. రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు వాసవీ మాతను దర్శించుకున్నారు. ఆయనకు ఆర్యవైశ్యులు స్వాగతం పలికారు.

## సీతారాముల బ్రహ్మోత్సవాలు ప్రారంభం



వింజమూరు, ఏప్రిల్30ప్రభాతవార్త: వింజమూరు మండలం రావిపాడులోని శ్రీసీతారామలక్ష్మణ, ఆంజ నేయస్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంతు లూరి వెంకటేశ్వరరావ్, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ రమాదేవి లు అంకురా ర్ప ణ గావించారు. ఉదయాన్నే స్వామి వారికి పూజా కార్యక్రమాలు, పుష్పాలంకరణ ,ప విత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఉ త్సవాల సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి అంకుర్పారణ



**నెల్లూరు- ప్రబాతవార్త** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొంలో వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసిం హస్వామి వారి దేవస్దానలో ఏఫ్రిల్ 30 వ తేది నుండి ప్రారంభం అయిన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు అంకుర్పారణ కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ప్రధానార్చకులు బాస్కరాచార్యులు ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. ఉభయకర్తలుగా దువ్వూరు నరసింహులు బ్రదర్స్(బుచ్చిరెడ్డి పాళెం)వారు వ్యవహారించారు. బ్రహ్మోత్సవాలను ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కార్యని ర్వహణాధికారి వి.గిరికృష్ణ, ధర మ్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్‌కుమార్,నెట్టం రఘు,రామయ్య, పామూరు మల్లికార్జునరెడ్డి, రాపూరు అంజయ్య, మడపాకుల జయమ్మ, సుంకరమస్తానయ్య, వినుకోటి ప్రసన్న లక్ష్మి, ఇండ్ల లక్ష్మమ్మ,అర్చకసిబ్బంది పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బాల త్రిపుర సుందరి,కూచపూడి నృత్య ప్రదర్శన,భావనా రుషి భక్త సమాజం వారి అన్నమా చార్యకీర్తనలు భక్తులను అలరించాయి.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.




## అమ్మవారి ఆలయంలో లక్ష మల్లెలార్చన



**కావలి, ఏప్రిల్ 30 ప్రభా తవార్త** కావలి వాసవీ ఆల యంలో అమ్మవారి జయం తిని పురస్కరించుకొని ఆది వారం మహిళలు సామూ హికంగా లక్ష మల్లెలార్చన పూ జలు నిర్వహించారు. అమ్మ వారికి పంచామృ తాభిషేకం నిర్వహించారు. ఆలయ పూ జారి సుబ్బుస్వామి వేద మం త్రాలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్ధప్రసాదాలతో పాటు భోజన సౌకర్యం కల్పిం చారు. ఆలయ కమిటీ బాధ్యులు, ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటికే సంక్షేమ ఫలాలు



**వెంకటాచలం ఏప్రిల్ 30 ప్రభాతవార్త** ప్రజల ముం గిటికే సంక్షేమ పధకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కోన్నారు.మండల పరిదిలోని ఈదగాలి గ్రా మంలో రెండువ రోజు గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి కాకాణి పాల్గోన్నారు. అ నంతరం మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లడుతూ దేశ చరి త్రలో ఎక్కడ లేని విదంగా 2750 రూ,పేదవాడి పెన్షన్ ఇస్తున్న చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమ యిందన్నారు.అనేక సంవత్సరాలు చుక్కల భూ ముల సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఒక్క జీవోతో చుక్కల భూములకు శాస్వత పరి ష్కారం చూపడం జరిగిందన్నారు.ఉద్యోగులు చేసు ్తన్న కుటుంబ సభ్యులు నుంచి తల్లి దండ్రులను వేరు చేసి జగనన్నకు చేబుతాము అనే కార్యక్రము ద్వారా ప్రత్యేక రేసన్‌కార్డును అందజేయనట్లు మంత్రి తెలి పారు. ఏరాష్ట్రంలో లేని విదంగా సంక్షేమ పద కాలకు శ్రీకారం చుట్టి గ్రామ పోలిమేరు దాటకుండా నేరుగా రైతులు మహిళలు ఖాతాలోకి నగదు జమ చేయడం జరిగిందన్నారు.దేవాలయం,లిప్టుకు సంబందించి సమస్యలను మంత్రి దృష్టికి వేమారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి తీసుకోని వెళ్లగా వెంటనే సమ స్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్ర ములో ఎంపీడివో సుస్మిత,ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి ,మోహ న్‌నాయడు,భాస్కర్‌నాయడు,దక్కలి రమణ య్య,ఆ రుగుంట ప్రభాకర్‌రెడ్డి,రాచాల రవికూమర్ యాదవ్, కలికి శ్రావన్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ప్రణాళిక లేని పరిపాలనకు నిదర్శనం జగన్



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి జగన్‌కి ఒక ప్రణాళిక అనేది లేకపోవడంతో రాష్ట్రం సర్వనాశనం అయిపోయి అప్పుల పాలైపోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ ఏద్దేవా చేశాడు. ఆదివారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్‌అజీజ్, నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వనరులతో యువతతో, రైతుల భాగస్వామ్యంతో టాప్‌టెన్‌లో ఉండాల్సిన ఏపీ అనుభవం లేని వ్యక్తి చేతిలో పడి అధో గతి పాలైపోయిందన్నారు. రాష్ట్రంలో అభ్యున్నతి గురించి చర్చించాల్సిదిపోయి జగన్ కుటుంబ హత్యలపై ఎవరు ఎప్పుడు జైలుకు పోతారో అనేదానిపై చర్చించుకుంటున్నారన్నారు. వివేకానందరెడ్డిని హత్య చంద్రబాబునాయుడు చేయించాడని కొంతవరకు లాభపడ్డాడన్నారు. సీబీఐ విచారణ లేకుండా చేసిన జగన్ హైకోర్టు జోక్యంతో సీబీఐ కలుగచేసుకుని నిజాలు బయటపెడు తోం దన్నారు. టీడీపీ హయాంలో 30శాతం ఉన్న పరిశ్ర మల వృద్ధి రేటు జగన్ అధికారంలోకి రావడంతో అసలు వృద్ధిరేటు అనేది లేకుండా పో యిందన్నారు. దివాలా తీసిన శ్రీలంకలో ఒక పౌరుడిపై లక్ష అప్పు ఉంటే ఈ రాష్ట్రంలో 1.75లక్షల అప్పు భారం మోపిన ఘనుడు జగన్ అని, దానిని చెల్లించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మద్యపాన నిషే దం అని దానితోనే రాష్ట్రాన్ని నడుపుతూ అందరూ డిజిటల్ మనీని వాడుతుంటే లక్షల కోట్లు క్యాష్ అండ్ క్యారీ కేంద్ర నాయకులకు తన కేసుల మాఫీకి అందచేస్తున్నాడన్నారు. దేశవ్యాప్తంగా అధికరేట్లు పెంచిన రాష్ట్రం, నాలుగేళ్ళలో ఏడుసార్లు కరంటు చార్జీలు పెంచిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ వైసీపీ నాయకుడు జైలుకు పోతారో అని ప్రజలు పందాలు పెట్టుకునే పరిస్థితులు తీసుకొచ్చిన ఘనుడు జగన్ అని విమర్శించారు. ఉద్యోగాలు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన విద్యార్థుల జీవితాలను జగన్ నాశనం చేశాడన్నారు. గతంలో ఇంటి స్థలాలు ఇచ్చిన అవి నిరుపయోగంగా ఉండడంతో ఇల్లు కట్టించి తాళాలు ఇచ్చేసిన వాటిలో ప్రజలను చేరనివ్వలేదని బ్యాంకు వారు మాత్రం రుణాల కోసం పేదలను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. అబద్ధాలతో రాష్ట్రాన్ని ఏకైక నాయకుడు జగన్ అన్నారు. గతం లో చంద్రబాబు దూరదృష్టితో ఆలోచిస్తే ఎగతాళి చేశారని, ఇప్పుడు జగన్ లాంటి భస్మాసురుడి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చంద్రబాబు నాయుడు అడ్మినిస్ట్రేషన్ చేయడంలో దిట్టన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల బారినుండి కాపా డగల ఏకైక నాయకుడు చంద్ర బాబునాయుడేనని వారు వక్కాణించారు. ఈ సమావేశంలో పనబాక. భూలక్ష్మి, కువ్వారపు.బాలాజీ, ఆశిక్, అలీఖాన్, సుజన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మేడే











భగభగ మండే ఎండలో నిప్పు కణాలై రగిలేవాళ్లు..ఎముకలు కొరికే చలిలో మంచు గడ్డలై నిలిచేవాళ్లు... కురిసే ఝుడివానలో శ్రమ చినుకులై, కండను పిండిచేసి, కొండను సైతం బండలుగా మార్చేవాళ్లు.. శ్రమనే పరిశ్రమ ప్రగతికి ఆయువుగా మార్చి శ్రమించేవాళ్లు.. తమలో ప్రాణం ఉన్నంతవరకు అలుపెరగక శ్రమించే శ్రామిక సూర్యులు..నిరంతరం నిండుగుండెతో స్వేదం చిందుతూ సేద్యం చేసే శ్రామికులు.. విశ్వంలో ప్రతిపనికి తమ శ్రమతో ప్రాణం పోసేవాళ్లు.. జీవనసాగరంలో ఆటుపోట్లను ప్రేమిస్తూ.. కడవరకు తమ శ్రమనే ఆయుధంగా చేసుకుని నిరంతరం కష్టపడేవాడే కార్మికుడు. అలాంటి కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి, పోరాడి సాధించిన రోజు మేడే.

ఫోటోలు: నందా మాల్యాద్రి

# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**వింజమూరు, ఏప్రిల్30ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇంది రానగర్ ఎస్టీ కాలనీలో ఆదివారం విపిఆర్ ఫౌం డేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్‌వాట ర్ ప్లాం ట్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించి శుద్ది జలాలను ప్రజలకు అంకితం చేశారు. ఈసందర్భం గా వేమిరెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో 2017నుండి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 103వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్లాంట్లు మరమ్మత్తులకు గురైనా తమ సిబ్బంది అం దుబాటులో ఉండి వెనువెంటనే బాగుచేసి ఆప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తారన్నారు. ఉద యగిరి నియోజకవర్గంలో ని 8మండలాలకు 24 ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తూ ముందుకు వెళుతున్నా మన్నారు. వింజమూరు మం డలంలో ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన ఈప్లాంట్ 4వ దన్నారు. ప్లాంట్ నిర్వహణ పట్ల తగిన జాగ్ర త్తలు పాటిస్తూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ ప్రాంతానికి వస్తున్న తనపై ప్రజలు, నాయకులు చూపిన ప్రేమ, అభిమానం తాను ఎప్పటికీ మరచి పోనన్నారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా చిన్నారు లచే ఏర్పాటు చేసిన కోలాటం తనకెంతో ఉత్సా హా న్ని ఇచ్చిందన్నారు. గతంలో ఈప్రాంతానికి 7మంది ట్రైనీ కలెక్టర్‌లు వచ్చి ఈ పంచాయతీని, ఈ గ్రామా న్ని ఢిల్లీ స్థాయిలో గుర్తుండిపోయేలా మీరు ఇచ్చిన ఆతిథ్యం గొప్పదన్నారు. పంచాయతీ అభివృద్ధికి తో డ్పాటునందిస్తున్న రొడ్డా వెంగమ్మ, ఎంపిటిసి సభ్య లు కొండయ్యకు ఈ సందర్భంగా ప్రత్యేక అభి నందనలు తెలిపారు. గ్రామస్తులు సింగిల్‌ఫేస్ విద్యు త్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కోరారని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ తాటిచెట్ల కాలేషా, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు డేగా వంశీ, పల్లా పురుషోత్తం, యాకశిరి భవాని, నా య కులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, గోపిరెడ్డి రమ ణారెడ్డి ,వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, మండాది గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, ఎనిమిరెడ్డి కొండల రావ్, మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, అన్నపురెడ్డిశ్రీ నివా సులురెడ్డి, మద్దిరెడ్డి వీరారెడ్డి. చీమల హజరత్‌రెడ్డి, మండాది బ్రహ్మయ్య, కాటం రమణారెడ్డి , గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్‌రాజును కలిసిన గంటా



**బుచ్చి ఏప్రిల్ 30 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయవాది వై.వి ఓంకార్‌రాజు ఆల్ ఇం డియా ఎస్‌సి,ఎస్‌టి,బి.సి మైనార్టీ వెల్ఫేర్ అ సోసియేషన్ ఆర్గనైజింగ్‌లో " ఎపిలీగల్ అడ్వైజర్‌గా ఆదివారం బాద్యతలు స్వీకరిం చిన సందర్భంగా విజయవాడలో ఆయనను కలిసి ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి బిసి మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటానరసింహులు ఆయనను అభినందించారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన ఓంకార్‌రాజు సేవలను ఆయన కొని యాడారు. గత మూడు సంవత్సరాలలో ఎంతో పేదలకు చేయూత నందించిన మంచి వ్యక్తి అని అన్నారు .భార్యభర్తల తగాదాలు,ఆస్తి తగాదాలు ఎలాంటి రాజకీయ పలుకుబడి లేక,దనబలం లేక,జనసంబదాలు లేకున్నా మానవతా దృక్పదంతో ఆయన పేదలను ఆదుకున్నారని అభినందించారు.ఈకార్యక్రమంలో కాకి శ్రీనివాసులు,గుడి వెంకయ్య, పెండెం శ్రీనయ్య,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గిరిజనులతో ప్రధాని మనసులోమాట కార్యక్రమం



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరులో నివసిస్తున్న బిజెపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి నివాసంలో ఆదివారం గిరిజనులతో ప్రధాని మనసులో మాట కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధాని మనసులో మాట కార్యక్రమంపై గిరిజనులకు పద్మావతి శ్రీదేవి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. గిరిజనులతో చికెన్ బిర్యానీ సహపంక్తి భోజనం చేశారు. కావలి పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు దూబగుంట పద్మిని, మాజీ ప్రధాన కార్యదర్శి శారద, ముజీర్, సదాశివశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మే 10 లోగా ఈకేవైసీ పూర్తిచేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త :** కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలోని మండలాల్లో ఇంకా కొంతమంది పింఛన్‌దారులు ఈకేవైసీ చేసుకోలేదని, వారంతా మే నెల 10వ తేది లోగా తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తిచేసుకోవాలని ఎస్‌టీవో కిరణ్‌కుమార్ అన్నారు. కోవూరులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల భద్రత కోసం రెండంచెల వ్యవస్థ ద్వారా ఈకేవైసీ తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కోవూరు సబ్‌ట్రెజరీ పరిధిలో మొత్తం 1500 పింఛన్‌దారులు ఉన్నారని, అందులో 140 మంది ఇంకా లైఫ్ సర్టిఫికేట్లు ఇవ్వలేదని, వాస్తవంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఈ సర్టిఫికేట్లు ఇవ్వాల్సి ఉండగా మార్చి పూర్తయినా వారు ఇవ్వలేదని, వెంటనే వారు ఎస్‌టీవో కార్యాలయంలో సంప్రదించి సర్టిఫికేట్ అందజేయాలన్నారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఫోన్ నెంబర్, ఆధార్ అప్‌డేషన్ కాకపోతే ఈమ కార్యాలయానికి వస్తే వాటిని చేసి ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చదవడం మాకిష్టం



**ఉలవపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త** చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉలవపాడు గ్రంధాలయంలో విద్యార్ధులతో నీతికథలు,జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలైన పుస్తకాలు చదివించి వారితో నీటి కథలు వ్రాయించడం జరిగింది.అలాగే వచ్చే నెలలో మే5 నుండి 16వ తేదీ వరకు 40రోజుల పాటు విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రతి రోజూఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగును.ఈ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్,డ్రాయింగ్,యింటింగ్,డ్యాన్స్ ,పేపర్‌క్రాఫ్ట్ అతిధులు ప్రసంగాలు,బొమ్మలు తయారు చేయడం ఇతర విషయాలు నేర్పిస్తారు.ప్రతీ ఏడాది లాగా ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని విద్యార్ధుల తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రంధాలయానికిపంపించి ఈ సమ్మర్ క్యాంపును విజయవంతం చేయాలని గ్రంధపాలకుడు కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు బీదను సత్కరించిన ఆర్యవైశ్య మహిళలు



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి వాసవీ అమ్మవారి ఆలయంలో ఆదివారం రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావును ఆర్యవైశ్య మహిళలు ఘనంగా సత్కరించారు. అమ్మవారి జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సోదరులు, మహిళలు ఘనస్వాగతం పలికి బీదను సత్కరించారు.

## సంయుక్త సేవా సంస్థ సేవలు అభినందనీయం ! సంస్థకు అండగా వుంటా !!



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర చేస్తున్న సేవలు అభినందనీయమని, ఈ సంస్థకు తనవంతు సహకారం అందిస్తూ అండగా వుంటానని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు తెలిపారు. కావలి పట్టణంలోని హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ కళ్యాణ మండపంలో సంయుక్త సేవా సంస్థ 8వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న గంగపట్నం సురేంద్ర దాతల సహకారంతో నిరంతరం సేవలు చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సంస్థ కార్యాలయ బాడుగకు సంబంధించి సంవత్సరానికి 60 వేల రూపాయలు తన ఛారిటబుల్ ట్రస్ట్ తరపున అందజేస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సంస్థ కొనసాగినంత కాలం బాడుగ తానే చెల్లిస్తానన్నారు. ఆయన కూతురు లిఖిత నృత్య కళా నిలయాన్ని స్థాపించేందుకు తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో మందికి డబ్బు వున్నా సేవాగుణం వుండాలన్నారు. అయితే గంగపట్నం సురేంద్ర ఎన్నో కష్టాలు పడుతూ పేద ప్రజలకు 8 ఏళ్లుగా దాతల సహకారంతో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమన్నారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లిఖిత బృందం నాట్య ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, రెడ్‌క్రాస్ జిల్లా బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా రెడ్‌క్రాస్ ఇన్‌చార్జ్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, మాజీ కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్, ఐయంఎ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ మాధవరెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, లోక్‌సత్తా యం. మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. దాతల సహకారంతో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

## నూతన కమిటీ నియామకం



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్30,ప్రభాతవార్త** కార్పొరేషన్ పరిధిలోని స్థానిక హరినాథపురం 2వ వీధిలోని శ్రీ సీతారామాలయంకు స్థలదాతలు,దేవస్థాన నిర్మాణదాతలందరితో సమావేశం పరిచి దేవస్థాన అభివృద్ధి గురించి చర్చించారు.అనంతరం ఆదివారం కొత్త కమిటీని ఎన్నుకొని దేవస్థానంలో పూజలు నిర్వహించారు.కమిటీకి స్థలదాతలలో ఒకరైన పసుపులేటి గంగాధర్‌ని గుడిచైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.కమిటీ కార్యనిర్వహాక చైర్మన స్థల దాత మద్దాళి శ్రీధర్‌ని ఎన్నుకొన్నా రు. కమిటీసభ్యులుగా చంద్రా మస్తానయ్య,మేకల రమణయ్య,దారా పుల్లయ్య,బసిరెడ్డి సుహాసిని,మండవ శ్రీనివాసులునాయుడు,దువ్వూరు గోపాల్‌రెడ్డి,తుమ్మలచర్ల వాసుబాబు,గరగ భానుప్రసాద్,కోటంరెడ్డి విజయకుమార్,బైనా సుధాకర్,కారంపూడి శ్రీనివాసులురెడ్డి,కొలగాటి భవాని,కొండూరు వనజరెడ్డి,వట్టిగుంట శ్రీదేవమ్మ,న్యాయసలహాదారుగా బసిరెడ్డి శ్రీనివాసులురెడ్డిని నిర్ణయించి వారి సహాయ సహకారాలు అందించవలసిందిగా ఏక గ్రీవంగా తీర్మానించారు.

## ముంగలదొరువు పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు



**తోటపల్లి గూడూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త** ఏప్రిల్ 30న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ముంగలదొరువు నందు శనివారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా విచ్చేసిన సమగ్రశిక్ష ఎ.యం.ఒ.జి సుధీర్‌బాబు మాట్లాడుతూ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు మించిన వసతులు,విద్యాభోదన జరుగుతుందని చెప్పడానికి ఈ ముంగళదొరువు పాఠశాల వార్షికోత్సవం నిదర్శనమని తెలిపారు.అనంతరం సమగ్రశిక్ష సియంఓ పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు ద్వారా ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారని అలాగే అభివృద్ధికి అమ్మఒడి,జగనన్న విద్యాకానుక,అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వీటన్నిటినీ చక్కగా వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశా రు. తదుపరి అసిస్టెంట్ కమీషనర్‌ఆఫ్ లేబర్ షేక్.గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాద్యాయులు అంకితభావంతో దాగివున్న సృజనాత్మకను వెలికితీయడంలో సమర్థులని తానుకూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినేనని కార్మికశాఖ నిబంధనల ప్రకారంబడి ఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.అనతరంపాఠశాల ఉపాధ్యాయని కె.కళావతిని ఎ.యం.ఒ ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం,జిల్లా అధ్యక్షులు దశరథరాములు ,ఉదయభా స్కర్, జిల్లా సభ్యులు శ్రీ నివాసులు,మండల అధ్యక్షులు శ్రీధర్ బాబు,ప్రధానకార్యదర్శి బాలకృష్ణ,ఉపాధ్యాయులు చంద్రశేఖర్,అంకయ్య,హజరతయ్య,అహ్మద్‌బాషా,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు .

## వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు




**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణం బాలకృష్ణారెడ్డినగర్‌లో వేంచేసి వున్న శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధానోత్సవాల వేడుకలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ఆదివారం పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు మేళతాళాలతో, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, తిరివీధి ప్రసాద్, ఈతముక్కల బాలమురళిరెడ్డి, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శంకర జయంతోత్సవాలు



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరులో వేంచేసి వున్న శంకర మఠంలో జయంతోత్సవాలు ముగిశాయి. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలలో జగద్గురు ఆదిశంకరాచార్య జీవిత చరిత్ర, శంకర వైభవం, గిరిజా కళ్యాణం, షట్పదీ స్తోత్రం, శాస్త్రీయ సంగీత విభావరి కార్యక్రమాలు జరిగాయి. శంకర మఠం గౌరవాధ్యక్షులు పొన్నలూరు వేంకట సుబ్రమణ్యం, అధ్యక్షులు కసవరాజు శ్రీనివాసశర్మ, ఉపాధ్యక్షులు టి.వి.యం.యన్.ప్రకాష్‌రావు, కార్యదర్శి గణపతిరాజు మారుతిరామారావు, ఉపకార్యదర్శి సముద్రాల బద్రీనారాయణ, కోశాధికారి కసవరాజు మధుసూదన్, ఆడిటర్ గుండ్లాపల్లి చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు తెలికేపల్లి రామచంద్రయ్య, సహాయ అర్చకులు తెలికేపల్లి మల్లికార్జునశర్మలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**సైదాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ మైకామైన్ కార్మిక సంక్షేమపాఠశాలలో వార్షికోత్సవం పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి 2 లక్షల రూపాయాలు నగదు అందిస్తున్నామని పూర్వ విదా ్యర్థులు ప్రకటించారు. అనంతరం ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం 8 వ తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను ఎంపిపి పలుగోటి పెంచలమ్మ,గ్రామ సర్పంచ్ ఎస్ సురేష్‌బాబులు అందించారు.ఈకార్యక్రమంలో విద్యాకమీటి చైర్మన్ విజయమ్మ, జెసిఎస్ గ్రామ కన్వీనర్ గుమ్మడి వీరాస్వామి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేటలో ఉచిత వైద్య శిబిరం



**బిట్రగుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్ని పురస్కరించుకొని ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్, మానవ హక్కుల పరిరక్షణ సమితి సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో నెల్లూరు స్మార్ట్‌విజన్ కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ బీరం రాజేంద్రరెడ్డి, బోగోలు అభయ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ ఎస్.తిరుపతమ్మలు పాల్గొని ఉచితంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కె.చంద్రశేఖర్, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు, నిర్వాహకులు జైభీమ్ అంబేద్కదర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర, మానవ హక్కుల మండల శాఖ అధ్యక్షులు ఎస్.కె.నురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్



**బిట్రగుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** బోగోలు మండల తహాశీల్దార్‌గా ఆదివారం పసుపులేటి హేమంత్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా మర్రిపాడు మండలం నుండి ఇటీవల ఆయన బోగోలు మండలానికి బదిలీ అయిన విషయం విధితమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ తహాశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, కావలి డివిజన్ విఆర్వోల సంఘం అధ్యక్షులు అళహరి కిరణ్‌కుమార్, బోగోలు మండల విఆర్వోల సంఘం అధ్యక్షుడు అళహరి పార్ధసారధి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన తహాశీల్దార్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో జరుగుతున్న భూముల రీసర్వేని వేగవంతం చేయడంతో పాటు రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు వంటి వాటిని పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.

## మండవ రిలేనిరాహారదీక్ష వాయిదా

**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు దివ్యాంగుల కాలనీలో కొంతమంది సకలాంగులు దివ్యాంగుల కాలనీలో చొరబడి దివ్యాంగులకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో ఆక్రమణదారుల నుండి దివ్యాంగుల కాలనీని కాపాడుకునేందుకు మే 1వ తేదిన జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు చేపట్టాల్సిన రిలేనిరాహారదీక్ష అదే రోజు దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తున్నందున మే 4వ తేది లేదా 5వ తేదికి వాయిదా వేసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## కావలిలో ఎపి బొందిలి స్టేట్ బాడీ సమావేశం



**కావలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బొందిలి స్టేట్ బాడీ సమావేశం జూన్ నెలలో కావలిలో జరుగుతుందని కావలి పట్టణ బొందిలి సంఘం అధ్యక్షులు ఆర్.బి.నాగరాజసింగ్ తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ఆదివారం కావలి పట్టణ బొందిలి సంఘం సమావేశం బి.కె.సాయిరాంసింగ్ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో నాగరాజసింగ్ మాట్లాడారు. బొందిలి సంఘానికి 20 అంకణాల స్థలం మంజూరు కొరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు వినతి పత్రాలు ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. అందరు ఐక్యమత్యంగా వుంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో బొందిలి సంఘం కోశాధికారి కె.సూర్యనారాయణసింగ్, సభ్యులు బి.కె.సాయిరాంసింగ్, రమేష్‌సింగ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## చలంచర్ల గ్రామంలో ముగిసిన ప్రత్యేక శిబిరం



**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం రెండవ యూనిట్ దత్తత గ్రామమైన కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ నెల 24వ తేది నుండి ఆదివారం వరకు వారం రోజుల కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్, మొక్కలు నాటడం, ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు పరిశుభ్రత, పోషకాహారం మీద అవగాహన, నిరుద్యోగ యువత సర్వే తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని విక్రమ సింహపురి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి



**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామానికి చెందిన గోని పకీర్(33) అనే వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు గోని పకీర్ గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు.మృతుడి భార్య రవళి ఫిర్యాదు మేరకు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, ఎస్ఐ యం.వెంకట్రావులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి ఇద్దరు మగపిల్లలు, ఒక అమ్మాయి వున్నట్లు తెలిపారు. మనస్థాపంతో ఉరివేసుకొని మృతి చెందినట్లు రిపోర్టు రావడంతో రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన కే.శ్రీనివాసులురెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** ఎండలు మండుతున్న తరుణంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 3వ డివిజను అధ్యక్షుడు కోవి.రమణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కోటంరెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుంటురాని ఆయన ఆనందాన్ని వ్యక్తంచేశాడు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మనం ఎప్పుడూ ప్రజాపక్షం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ.విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల.మధు, కువ్వారపు.బాలాజీ, మాజీ కార్పొరేటర్ పొత్తూరి.శైలజ, సుధీర్, సురేష్, గోవర్ధన్, శ్రీలక్ష్మీ, నారాయణరెడ్డి, సాంబయ్య, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టుల ఖాళీలపై కేంద్రం చెప్పేది నిజమా.. రాష్ట్రం చెప్పేది నిజమా



**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీచర్ పోస్టుల ఖాళీల విషయమై విద్యాశాఖ మంత్రి కేవలం 717 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని, శాసనమండలిలో చెబితే కేంద్ర మంత్రి మాత్రం రాష్ట్రంలో 50,647 పోస్టులు ఖాళీ ఉన్నాయని రాజ్యసభలో చెప్పారు. సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు తన నివేదికలో రాష్ట్రంలో 45,335 పోస్టులు ఖాళీలు ఉన్నాయని చెప్పిందని, ఇందులో ఏది నిజమని ఆయన ప్రశ్నించారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీచర్ పోస్టుల ఖాళీల విషయంలో ఇంత గందరగోళం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అధికారంలోకి రాగానే అదృశ్యమయ్యాయన్నారు. నిరుద్యోగులు గోడు నేను విన్నాను.. నేను ఉన్నాను అంటూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పినా 4 ఏళ్లు పూర్తయినా కూడా ఒక్క డీఎస్సీ కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు చెప్పిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో 19.64 శాతం టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇన్ని పోస్టులు ఖాళీలు ఉన్నప్పుడు విద్యార్థులకు బోధన ఏ విధంగా సాగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులపై స్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయుటకు వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సత్యనారాయణరెడ్డి, విజయ్, గోపాల్, శివకుమార్, వేణు, శ్రీహరి, రమణయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, వహీద్, తదితరులు ఉన్నారు.

## కలువాయిలో శ్రీవాసవి మాత జయంతి వేడుకలు



**కలువాయి ఏప్రిల్ 30 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను ఆదివారం స్దానిక శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్దానం నందు జై వాసవీ క్లబ్ ట్రస్టు కలువాయి వారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవీ మాత అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికలను కన్యకా పరమేశ్వరీ అమ్మవారుగా భావించి ప్రత్యేకంగా పాదాపూజా కార్యక్రమాలు నిర్వహించి సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు.కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జీవిత చరిత్రను నిర్వాహకులు భక్తులకు తెలియజేశారు.అనంతరం భక్తులకు తాంబూలాలు తీర్ద ప్రసాదాలు అందించారు.ఈకార్యక్రమంలో కలువాయి మండలం వాసవి క్లబ్ అద్యక్షులు సోమిశెట్టి మహేష్, సెక్రటరీ మెంటా అనంతయ్య,రీజనల్ సెక్రటరీ సోమిశెట్టి చంద్రశేకర్,రీజనల్ ఛైర్‌పర్సన్ పువా ్వడ కృష్ణయ్య,కోశాధికారి ఆత్మకూరు హరీష్,సభ్యులు కొలపర్తి సురేంద్రబాబు,కొలపర్తి వెంకటేష్ ,అమర్తలూరు రాజేష్,పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## టిప్పర్ దగ్దం - తప్పిన ప్రమాదం



**సైదాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త** మండల పర ధిలోని కొమ్మిపాడు సబ్‌స్టేషన్ సమీపంలో టిప్పర్ దగ్దం అవడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడి భయానక వాతావరణం చోటు చేసుకుంది. స్దానికుల కథనం మేరకు రాపూరు గ్రామంలోని ఎస్ఎల్‌వి స్టోర్ క్రషర్ నుండి సైదాపురం మీదుగా గూడూరుకి టిప్పర్ వెళుతుండగా మార్గమద్యమైన కొమ్మిపాడు సబ్‌స్టే షన్ సమీపంలో అకస్మాత్తుగా టిప్పర్ క్యాబిన్‌లో బ్యాటరీ షా ర్టు సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ఎగిరి పడడంతో ప్రజలు,ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు. స్దానికులు రాపూరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే వారు సంఘటనా స్దలానికి చేరుకొని మంటల్ని అదుపు చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం లేనందున అందరు ఊపిరి పీల్చు కున్నారు.ఫైర్‌స్టేషన్ ఆఫీసర్‌కుప్పయ్య,సిబ్బందిశ్రీనివాసులు,సూరినారాయణ,హరి,చంద్రశేఖర్‌లు పాల్గోన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి




**సైదాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త** వెంకటగిరి లో మే 2 వ తేదిని నిర్వహించే ఇదే ఖర్మం మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో జాతీయ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాల్గోంటారని ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గోని విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ రైతు విభాగం అద్యక్షులు పెరుగు కృష్ణమనాయుడు తెలిపారు. స్దానిక పార్టీ కార్యలయంలో మండల టిడిపి పార్టీ అద్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఆదివారం మండల స్దాయి సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్‌నాయకులు సుబ్రమణ్యంరాజు,మస్తాన్‌నాయుడు,కృష్ణమనాయుడు,వెంకటేశ్వర్లురెడ్డి ,రమణయ్యానాయుడు,సురేంద్ర దశయ్యానాయుడు తదితరులు పాల్గోన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**కలువాయి ఏప్రిల్ 30 ప్రభాతవార్త** మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా స్దానిక బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ జి పెంచలపులయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తలసేమియా,హిమోఫిలియా అత్యవసర పరిస్దితులలో అవసరమైన వారికి క్యాంపులు ఏర్పాటు చేసి రక్తం సకాలంలో సమకూర్చడం జరుగుతుందని ప్రతి ఒక్కరు మానవతా దృక్పదంతో స్పందించి రక్తాన్ని అందించాలని యువత ప్రధానంగా శ్రద్ద చూపాలని పెంచలపుల్లయ్య తెలిపారు. ఉదయం 8 నుండి మద్యహ్నాం 1 గంట వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



**వింజమూరు, ఏప్రిల్30ప్రభాతవార్త:** వింజమూరులోని విరాట్‌నగర్‌లో వేంచేసియున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. స్వామివారి ఆరాధనోత్సవం సందర్భంగా ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులచే కోలాటం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## విద్యాదాతకు సన్మానం



**చేజర్ల, ఏప్రిల్30 ప్రభాతవార్త:** చేజర్ల మండలం నెర్నూరు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న వెన్నపూస పెంచలరెడ్డిని ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ విద్యాసంవత్సరానికి ఆదివారం చివరి పనిదినం కావడంతో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన వెన్నపూస పెంచలరెడ్డిని శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏకోపాధ్యాయుడు ఉండడం వలన విద్యాకమిటీ సూచనల మేరకు మరో వాలంటీర్‌ను ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుడు పెంచలరెడ్డి చెరిసగం వేసుకొని నెల నెలా జీతం చెల్లించేవారు . అలాగే విద్యార్థులకు అవసరమైన నోట్‌పుస్తకాలు , పెన్నులను, పుస్తకాలను అందించడం పాఠశాలల అభివృద్ధికి ఎప్పుడూ ముందుండే పెంచలరెడ్డి సహకారం మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావిళ్ళ శ్రీహరినాయుడు పేర్కొన్నారు. నెర్నూరు హరిజనవాడ పాఠశాలలో కూడా పెంచలరెడ్డిచేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆదూరుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుడిగుంట శేషగిరిరావ్, ఉపాధ్యాయులు తలపల హావాని, ఖాదర్‌బాషా , పి.రవిచంద్ర , దామినేని రాజబాబు, శాంతకుమారి, సుశీల , కె.వి.సుబ ్బమ్మ, కృష్ణమోహన్, ఆర్.వి.శేషమ్మ, నేలటూరు బుజ్జయ్య, ఎలిబోయిన రమేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.సుబ్బరత్నమ్మ , వాలంటీర్ వరలక్ష్మి, విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మచ్చలేని నేత మనప్రదాని నరేంద్రమోదీ



జలదంకి,ఏప్రేల్30,ప్రభాతవార్తఃక్రింది స్థాయినుంచి అంచెలంచెలుగ ఎదిగి దేశ అత్యున్నత ప్రధానిపదవిని అలంకరించి తన సమర్దపాలనతో దేశాన్ని అన్నిరంగాలలో అత్యున్నత స్తితికి తీసుకుపోతున్న మనప్రదాని నరేంద్రమోది మచ్చలేని నేతగ కీర్తింపబడుతున్నాడని భారతీయ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కె.బుజ్జిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పి.ఎం నరేంద్రమోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని మండలంలోని బి,కె అగ్రహారం,జలదంకి పంచాయతీలోని నెహ్రూనగర్‌లలో నిర్వహించారు.రాష్ట్ర కిసాన్‌మోర్చా ప్రత్యేక ఆహ్వానితుడు చల్లాహనుమారెడ్డి అంగ్రహారంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బుజ్జిరెడ్డి పాల్గొని మాట్లాడారు.దేశప్రజలతో నేరుగా ప్రధానమంత్రి మనసులోమాట వందవ ఎపిసోడ్ పూర్తిచేసుకున్న సందర్భం ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు.దేశంలోని సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రజలతో అనుబందానికి మన్‌కీ బాత్ కార్యక్రమం వేదికైందన్నారు.సమాజంలో ఎన్నో మార్పులకు ఇది శ్రీకారం చుట్టింద న్నారు.మనుమారెడ్డి మాట్లాడుతు ప్రదానివంటి విజ్ఞుడు నాయకత్వంలో వున్న భారతీయజనతాపార్టీ సభ్యత్వం తనకు ఎంతో గర్వకారణమని తెలియజేశాడు ఈరోజు రాష్ట్రంలో అమలులోవున్న ఎన్నోపదకాలు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టినవేనని వివరించాడు.నెహ్రూనగర్‌లో కార్యక్రమం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర సోషల్‌మీడియ కోకన్వీనర్ వడ్డే శ్రీనాద్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగింది.ఈసందర్బంగా ప్రధాని మోది మన్‌కీబాత్ సందేశాన్ని టి.వి.ప్రసారంద్వారా తిలకింప జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు దేశానికి ఈ రోజు ఒక చారిత్రాత్మకమైనది అన్నారు.2014అక్టోబర్3న మొదలై అనతికాలంలోనే జాతీయ ఇస్టాగోస్టి కార్యక్రమంగ రూపొందిందని చెప్పారు.ప్రతి నెలలో చివరి ఆదివారం ప్రసారమవుతు శ్రోతలను విశేషంగ ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.ఆయా కార్యక్రమాలలోబి.జె.పి మండల ప్రదానకార్యదర్శి కంచర్ల శరత్‌బాబు,మండల ఉపాధ్యక్షుడు పరసు మధు,కిసాన్‌మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చీదర్ల మల్లికార్జున,సన్నిగంటితరుణ్,కిసాన్‌మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు చింతం శేషారెడ్డి,బి.జె.పి సీనియర్ నాయకుడు బండారు తిరుపతిరెడ్డి,కిసాన్‌మోర్చానేత ముడి కిషోర్‌రెడ్డి,వంటేరు రాకేష్ కమతం బాలకోటయ్య తదితరులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## మతోన్మాద బి.జె.పిని సాగనంపుదాం...దేశాన్ని కాపాడుకుందాం



జలదంకి,ఏప్రేల్30,ప్రభాతవార్తఃదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడడానికి కారణమైన భారతీయ జనతాపార్టీ సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ళూరు మాల్యాద్రి ప్రజలకు పిలుపునిచ్చాడు.మండలంలోని జలదంకి,జమ్మలపాళెం బ్రాహ్మణక్రాక,కమ్మవారి పాళెం,బి.కె అగ్రహారం,చినక్రాక తదితర గ్రామాలలో దీనిపై ప్రచారభేరి నిర్వహించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ప్రతి వ్యక్తి కేంద్రప్రభుత్వ దుర్మార్గాలనునిలదీయవలసిన సమయము ఆసన్నమైందని అన్నారు.అలా కానియడల భవిషత్ చీకటిమయమైపోతుందని వివరించాడు.మత విద్వేషపు చిచ్చురగిలిస్తు ప్రమాదకర పరిస్తితులను సృష్టిస్తుందన్నారు.ప్రదాని ఏలుబడిలో దేశం అన్నిరంగాలలో నిర్వీర్యమైపోతుందని దుయ్యబట్టారు.దీనిపై ప్రశ్నించే గొంతుకలను నిరంకుశంగ అణచివేస్తున్నారని ఆక్రోసించారు.సాక్ష్యాత్తు స్వాతంత్ర్యమే ప్రమాదంలో పడిన ప్రస్తుత తరుణంలో దేశాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని విశదీకరించాడు.ఈకార్యక్రంలో డి.వై.ఎఫ్,ఐ నాయకులు అడపాల సురేష్,మేఘనాద్,డమ్ము దర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS వార్త

**CHANGE OF NAME**

★ **KAITHALAM CHARAN KUMAR,** S/o, Late Kaithalam Sudhakar, aged about 36 years, R/o, D.No. 28-1087, Vijayaganapathi Layout, Navalakula Garden, Mypadu Road, 3rd Mile, Nellore – 524002, SPSR Nellore District, AndraPradesh Hence forth be known Ramisetty Charan Kumar (New Name). Affidavit date: 18.04.2023 Sworn before notary **M. DAMODAR,** Nellore. **(Ro.No.4429)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పార్టీ ఆఫీసు చూస్తేనే ప్రత్యర్థులు భయపడాలి



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నాయకులు నగరంలో ప్రతి ఒక్క డివిజనులో టీడీపీ ఆఫీసులను నెలకొల్పాలని, అవి చూసి ప్రత్యర్థులు భయపడాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. ఆదివారం నగరంలోని ఐదో డివిజనులో రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేశారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్లో పార్టీ కార్యాలయం ఉంటే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. దాంతో డివిజనులో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండొచ్చన్నారు. దానికోసం అందరూ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ.విజేతరెడ్డి, కప్పిర.శ్రీనివాసులు, కువ్వారపు.బాలాజీ, దర్శి.ప్రసాద్, శశి, బల్లెడ్డి, రంగయ్య, వెంకటేశ్వర్లు, మధు, జైచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కప్‌కు కోవూరు జెడ్పీ విద్యార్థినులు




**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త :** కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థినులు తిరుపతిలో జరిగే సీఎం కప్ పోటీలకు సంబంధించి బాక్సింగ పోటీలకు ఎంపికయ్యారు. వీరికి సెట్నల్ సీఈవో పుల్లయ్య చేతుల మీదుగా క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బాక్సింగ్ పోటీలకు సంబంధించి జిల్లాకు ఎటువంటి పతకాలు రాలేదని, ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు 10 పతకాలు సాధించి నెల్లూరు జిల్లా పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ తిరుపతిలో కూడా పతకాలు సాధించాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులు వీరే.. కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు పి. హన్సిక, వై. నమృత, ఎస్‌కే ముతహర్, వి. సోనీ, జి. మాలవిక, ఎన్. హర్షిణి, ఏ. జగతి, కె. లోకిత, పి. కావేరి, జి. వైజయంతిలు ఉన్నారన్నారు. వీరికి టీమ్ మేనేజర్ కోచ్‌గా ఫిజికల్ డైరెక్టర్ దేవిక ఉన్నారు.




## వేడుకగా చండీపారాయణం, హోమం



**బుచ్చి ఏప్రిల్ 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న మహాకుంభాభిషేకంలో భాగంగా ఆదివారం చండిపారాయణం, హోమం నిర్వహించారు. మద్యహ్నం 12 గంటలకు లఘు పూర్ణాహుతి చేశారు. సాయింత్రం 6 గంటలకు విద్యాహోమం-లలితా సహస్రనామం అర్చన, లఘుపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, కొలన్ రాజారెడ్డి, పూజితమ్మలు కార ్యక్రమాలు నిర్వహించారు. పూజా, హోమ కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## మే డే శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** కార్మికుల శ్రమ విలువను తెలిపేదే కార్మిక దినోత్సవమని, పారిశ్రామిక రంగం ఎంత అభివృద్ధి చెందినా అందులో మానవ శ్రమ అవసరమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్ అజీజ్ ఆదివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, కార్మిక వర్గాలకు నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రలో పారిశ్రామికీకరణ ఆరంభం మానవ జీవనస్థాయిలో అనూహ్య మార్పులు తీసుకొచ్చిన మానవ శ్రమ విలువను సగర్వంగా చాటుతున్న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలన్నారు. ఆధునాతన సాంకేతిక యుగంలో రోబోటిక్ యాంత్రిక శక్తి ఆధికంగా వినియోగంలోకి వచ్చి మానవ కార్మికులు పని భద్రత కోల్పోతారన్నది ఒక అపోహ మాత్రమేనన్నారు. రాష్ట్రంలోని లక్షలాది అసంఘటిత కార్మికులు దైనందిన పనుల్లో ప్రమాదాలకు గురి అవుతున్నారనివ వారి కుటుంబాలకు భద్రత కరువైందన్నారు. సమస్య తీవ్రతను గుర్తిస్తూ చంద్రబాబునాయుడు అమలులోకి తెచ్చిన చంద్రన్న భీమా పథకం కార్మికకుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసాకల్పించేదని, దానిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. జిల్లావ్యాప్తంగా వేలాదిగా పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని, న్యాయమైన హక్కుల సాధనకు టీడీపీ ప్రతినిధిఆ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త : ప్రభుత్వం పాఠశాలలను నాడు-నేడు పథకంతో పూర్తిస్థాయిలో బలలోపేతం చేసిందని , తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులు సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి అన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యాకానుక పేరు మీద 8 రకాల వస్తువులను ఉచితంగా అందిస్తుందన్నారు. అదేవిధంగా బలవర్ధకమైన పౌష్టికాహారంతో జగనన్న గోరుముద్ద పథకం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామన్నారు. ఇటువంటి అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కమ్మవారిపాలెం రామాలయానికి బొల్లినేని రు.5లక్షలవిరాళం అందజేత



**కలిగిరి, ఏప్రేల్30, ప్రభాతవార్త;**కలిగిరి మండలం వెలగపాడు పంచాయితీ, కమ్మవారిపాళెంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి తెలుగుదేశంపార్టీ ఉదయగిరి ఇన్చార్జ్, మాజీశాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు రు. 5లక్షలరూపాయల విరాళం ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా బొల్లినేని గ్రామంలోని ప్రతిఒక్కరినీ పలకరిస్తూ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దల సమక్షంలోవిరాళాని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా బొల్లినేని గతస్మృతులను గ్రామస్తులతో పంచుకుంటూ తన నానమ్మ గారి ఊరు కమ్మవారిపాళెం అన్నారు. తన చిన్నతనంలో ఈగ్రామంలో జరిగే తిరుణాల్లకు, వేడుకలకు హాజరయ్యే వారమన్నారు. వాను 2014లో ఎమ్మెల్లేగా పోటీచేసి విజయం సాదించడంజరిగిందన్నారు. ఆవిజయంలో ఈ గ్రామం ముక్య పాత్రపోషించిందని ఏగ్రామంలో రానన్ని ఓట్లు ఈగ్రామంలో రావడం జరిగిందన్నారు. ఈ గ్రామంతో తనకు అంత అనుభందంఉందన్నారు. అంతేగాక 2014 గెలుపు అనంతరం ఈ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందజేయాడంజ రిగింద న్నారు. 24ఎన్నికల్లో విజయం సాదిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లోకూడా తన విజయానికి ఆకోదండరామస్వామి కరుణాకటాక్షాలు ప్రసాదించాలన్నారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన రామారావుని గ్రామస్తులు యెంతో ఆప్యాయతగా పలకరించి రాబోయే ఎన్నికల్లో నివిజయానికి తిరుగు లేదంటూ పెద్దలు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు చీమల తాతయ్య, కాకి ప్రసాద్, యల్. రాంబాబు, వేణు, ఆలయ ధర్మకర్తలు కాట్రగుంట వుంకటసుబ్బయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## టెక్నాలజీలో వేగంగా ఉండాలి



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** టెక్నాలజీ వాడకంలో కార్యకర్తలు, నాయకులు వేగంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ రూరల్ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ కన్వీనర్లతో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. నెల్లూరు పార్లమెంటు ఆర్టీఎస్ ట్రైనర్ గొట్టిపాటి.మనోరమ, ఐటీడీపీ ట్రైనర్ షేక్.రసూల్, హౌస్ మ్యాపింగ్ ట్రైనర్ కార్తిక్ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేలా యాప్‌లను వేగవంతంగా వినియోగించుకోవాలని, సోషల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందుతున్న అంతే వేగంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళి వైసీపీ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వారికి తెలియచేయాలన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రూరల్ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా



**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త :** 38 సంవత్సరాల క్రితం కలిసి మెలిసి చదివిన విద్యార్థులు అనంతరం ఒక దగ్గర చేరి పాత స్మృతులను నెమరువేసుకోవడమే కాకుండా తాము ఈ స్థాయికి రావడానికి కారణమైన గురువును సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్న సంఘటన కోవూరులోని కేవీఎస్ కళ్యాణమండపంలో ఆదివారం చోటు చేసుకుంది. కోవూరులోని టీఎన్‌సీ పాఠశాలలో 1985-86 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళ్యాణ మండపంలో సమావేశమై పాత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకోవడమే కాకుండా గురువుల పట్ల వారికి ఉన్న అభిమానాన్ని పెద్దఎత్తున చాటుకున్నారు. తమకు చదువు చెప్పి తమను ఇంతవారిగా చేసిన గురువులను భారీస్థాయిలో సత్కరించి వారికి పాదపూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు వి. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాము విద్యార్థులకు చదువు చెప్పి 38 సంవత్సరాలు దాటినా తమను గురునత పెట్టుకుని ఈ విధమైన సన్మానం చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు పాత స్మృతులను జ్ఞప్తికి చేసుకుని తమనెంతో ఆనందింపజేశారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో, ప్రముఖ సైకాలజిస్ట్ రమేష్‌బాబు, విశ్రాంత పీఈటీ రాఘవన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, సుందరయ్య, శ్రీనాథ్ ప్రసాద్, మంజులాక్షి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా 1985-86 సంవత్సరానికి చెందిన బ్యాచ్ విద్యార్థుల్లో కొంతమంది ప్రత్యేకంగా సమావేశమై త్వరలో టీఎన్‌సీ కళాశాలకు తమవంతుగా విద్యార్థులు కూర్చొనేందుకు బల్లలు అందజేస్తామని హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వెంకటేశ్వర్లు, నజీర్, వెంకట్రావు, చెంచయ్య, రవీంద్ర, రవిచంద్ర, దిలీప్‌రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లురెడ్డి, సి. వెంకటేశ్వర్లు, ఉన్నారు.

## సొంత గ్రామానికి వైద్యసేవలు అందించడం అభినందనీయం



**ముత్తుకూరు, ఏప్రిల్30, ప్రభాతవార్త** సొంత గ్రామానికి వైద్యసేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని పంటపాలెం సర్పంచ్ ఆలపాక శీనయ్యపేర్కొన్నారు. మండలంలోని పంటపాలెం గ్రామంలో ఆదివారం చదలవాడ రాఘయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు డాక్టర్ చదలవాడ వెంకట సునీల్‌బాబు సతీమణి డాక్టర్ హిమబిందులు కలిసి ఉచిత వైద్యశిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి డాక్టర్ దంపతులు సొంత గ్రామాని న్వైద్యసేవలు అందిస్తున్నారని, ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకుని వారి గ్రామాలకు తోడ్పాటు అందించాలని సూచించారు. డాక్టర్ వెంకట సునీల్ మాట్లాడుతూ నేను పుట్టి న ఈ గ్రామంలో సర్పంచ్ శీనయ్య ఆధ్వర్యంలోమెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అలాగే నెల్లూరు పట్టణంలోని సునీల్ క్లీనిక్‌లో రాయితీలతో కూడిన మెరుగైన వైద్యచికిత్సలు అందజేస్తామన్నారు. ఈ శిభిరంలో ఘుగరు. బీపీ, తలనొప్పి, గ్యాస్ ట్రబుల ్, డెంగ్యూ, మూత్రపిండ వ్యాధులు, గుండె, గర్భకోశ వ్యాధులకు సంబంధించిన దాదాపు 200మందికి వైద్యసేవలు అందించారు. వారికి 25వేల రూపాయలు విలువైన మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంటపాలెం ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం, చదలవాడ బాబు, ఎంపీటీసీ సభ్యులు విజయ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారమైన కన్నేటమ్మకు ఘనంగా పొంగళ్ళు



**ముత్తుకూరు, ఏప్రిల్30, ప్రభాతవార్త** భక్తులకు కొంగుబంగారమైన మల్లూరు పంచాయతీలో ఉన్న కన్నేటమ్మకు ఆదివారం ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. మాట్లాడుతూ కన్నేటమ్మ భక్తుల కొంగు బంగా రం అని ఆ తల్లిని శరణువేడితే కోరికలు తప్పకుండా నెరవేరుతాయని ఆయన తెలిపారు.